# పెద్దవాళ్ళు



నల్లబాటి రాఘవేంద్రరావు

"దుర్మార్గులైన కొడుకులుండవచ్చు... కాని, దుర్మార్గురాలైన తల్లి మాత్రం ఉండదు. మీ అమ్మను బాగా చూసుకునే టైమ్ ఇదే..."

ఫ్యామిలీ డాక్టర్ ఆదిరత్నం మాటలు రామభద్రమ్మకూ స్పష్టంగా వినబడ్డాయి. ఆమె మంచంమీద పడుకుని ఉంది. 'బి.పి.' హైలెవెల్‌లో ఉంది. డాక్టర్ ఆదిరత్నం ఆమెను పూర్తిగా పరీక్షించి మెడిసిన్స్ రాసిచ్చాడు. పెద్ద కొడుకు, మూడో కొడుకు వాళ్ళ పెళ్ళాలు, పిల్లలు మంచం చుట్టూ గుమిగూడి చూస్తున్నారు.

"డబ్బు పోతే సంపాదించుకోవచ్చు, 'పెద్దవాళ్ళు' పోతే సంపాదించుకోలేం. జాగ్రత్తగా చూసుకోండి. అన్నట్టు రెండో అతనేడి?" డాక్టర్ అడిగాడు వెళ్తూ....

"కష్టలూ, కార్పణ్యాలూ ఎలా వున్నా ఇప్పుడొచ్చి మామూలుగా 'ఎలాగుందమ్మా? ఏం చేస్తున్నారు అత్తయ్యగారూ...' అంటూ ఇద్దరూ పలకరించెయ్యవచ్చుగా. ముట్టుకుంటే అంటుకుంటుందని భయం". పెద్దకోడలు చేసిన 'కామెంట్' డాక్టర్‌కే కాదు. నీరసంగా పడుకున్న రామభద్రమ్మకూ వినబడింది.

"రెండో కొడుకన్నా, కోడలన్నా ఈమెకు పడదు. వాళ్ళ టైపే వేరు. వాళ్ళు కూడా ఈమెను చూడరు డాక్టర్..." వెళ్తున్న డాక్టర్‌తో అన్నాడు పెద్దకొడుకు.

"అర్ధాయుష్షు... నష్టజాతకపు... తప్పుడు వెధవ, కుటుంబాన్ని ముక్కలు చేసిన అప్రాచ్యుడు. నేను పడుతున్న ఖర్మ వాడికీ వాడి పెళ్ళానికీ... పిల్లలకూ పట్టకపోతుందా... నేను చూడకపోతానా..." అంటూ గొణుక్కుంది ఆ నీరసంతోనే వీరభద్రమ్మ.

పెద్దకోడలు ముసిముసిగా నవ్వుకుంది. తోటికోడలు, మరిది మీద నాలుగు తిట్లు పడినందుకు.

పదేళ్ళ క్రితం...

రెండో కొడుకు రామచంద్రరావు పెళ్ళిలో పెళ్ళికూతురు తండ్రి ఏదో సందర్భంలో "చెల్లెమ్మగారూ, ప్రతి సమస్యనూ రెట్టింపుచేసి 'గొడవకు ప్రయత్నించకండి' అని తనను అన్నాడని ఇప్పటివరకూ రెండో కోడలుని రకరకాలుగా యమ యాతనలు పెడుతూనే ఉంది రామభద్రమ్మ.

ఒకసారి, రెండో కోడలు మహేశ్వరి ఎండలో ఎండు మిర్చి ఎండబెట్టింది. కాస్సేపటికి అక్కడ ఎండిపోయి నీడ వచ్చింది. రామభద్రమ్మ వీధిలోంచి నలుగురు అమ్మలక్కలను తీసుకొచ్చి "చూడండమ్మా, చిత్రం కాకపోతే, నీడలో ఎండు మిర్చి ఎవరైనా ఎండబెడతారా? మూడు పూటలా తిండి తిని నడుం వంచలేకపోతోంది ఆ రెండోది" అంటూ అవమానించి మాట్లాడింది.

మరోసారి, పెళ్ళయిన కొత్తలో మహేశ్వరి కొంచెం ఆలస్యంగా లేస్తే ఆమె బెడ్‌రూమ్‌లోంచి బైటకు వస్తున్నప్పుడు ఇంటిలోని వారందరికీ చూపించి 'రాణిగారికి ఇప్పుడే తెల్లారింది. మనం కాపురాలు ఇలాగే చేశామా? చేస్తున్నామా? స్నానానికి వేడినీళ్ళు పెట్టివ్వండర్రా, దేవిగారికి వేడివేడి జీడిపప్పు మసాలా ఉప్మా, టీ అందించండి' అంటూ రామభద్రమ్మ మహేశ్వరి మనసును బాధపెట్టింది.

దానికి తోడు మహేశ్వరి తిరిగి సమాధానం చెప్పే తత్వం కలది కాకపోవటంతో, లోలోపలే కుళ్ళికుళ్ళి ఏడ్చే స్వభావం కలది అవ్వటంతో రామభద్రమ్మ ఆరళ్ళు మూడు తిట్లూ, నాలుగు శాపనార్థాలుగా సాగిపోయాయి.

మిగిలిన తోటికోడళ్ళు... అత్తగారు తమను తిట్టిపొయ్యటం లేదు కదా అనుకున్నారే గాని రెండో కోడలుకి ఎప్పుడూ సపోర్టు వెళ్ళేవారు కాదు. అంతేకాకుండా తమని అత్తగారు ఏమీ అనకపోయినా, ఆవిడ ఎవరిమీదో వంకపెట్టి అన్నా లేక పిల్లల్ని కసురుకున్నా రేసు గుర్రాల్లా ఆమె మీద పడిపోయేవారు ఆ మిగిలిన ఇద్దరు తోటికోడళ్ళు.

అందరితో విరోధంగా ఉంటే తనను చూసే కోడలే ఉండదేమోనని రామభద్రమ్మ నోరులేని రెండో కోడలుని మాత్రమే ఆడిపోసుకుంటూ,

ఉసూరు పెడుతూ దెప్పిపొడుస్తూ పోటీగా మాట్లాడేది.

మిగిలిన కోడళ్ళు ఏదైనా తప్పు చేసినా, "పాపం నీరసంగా ఉన్నట్టుంది పెద్ద కోడలా నీకు రాత్రంతా పిల్లలతో నిద్ర పట్టి ఉండదు. అందుకనే నీరసంతో నూనెసీసా క్రింద పడేశావు. నేనర్థం చేసుకున్నానమ్మా, పగిలిపోయినా ఏం ఫర్వాలేదు తల్లీ! అసలు నిన్నని ఏం లాభం? ఇంత జరిగిందే గదిలోంచి ఊడిపడిందా ఆ రెండో రాక్షసి. దాన్ని తెచ్చుకున్నాను నాకన్నీ అనర్థాలే..కుటుంబం నరకం చేసి పాడేస్తుంది..." అంటూ అర్థం లేని గోల పెట్టి గొడవ చేసేది గంటల తరబడి.

కాపురానికి వచ్చేటప్పటికి మహేశ్వరికి కూరలు తరగటం సరిగా వచ్చేది కాదు. అత్తగారు అర్థమయ్యేలా చెప్పేది కాదు. సరికదా పుండు మీద కారం చల్లినట్లు మాట్లాడేది.

"కూరలు తరగటం రాదు. మీదపడి ఎను బోతులా మెక్కి తినటం వచ్చే..." అంటూ అనే భయంకరమైన అత్తగారి మాటల్తో పది సంవత్సరాలూ ఆ ఇంట్లో కూరలే తినకుండా గడి పేసింది మహేశ్వరి. ఒకసారి ఆమె 'అత్తయ్యా గారూ, కొంచెం జ్వరంగాఉంది' అని అంటే 'ఏమే! నాటకమా? జ్వరమొచ్చినట్టు నీకెలా తెలుసు? జ్వరమాని నోట్లో పెట్టుకు చూసుకు న్నావా?' అంటూ ప్రశ్నించి ఏడ్పించేది రామభద్రమ్మ.

మిగిలినవాళ్ళకి కొంచెం తలనొప్పి అయితే పెద్దరోగం వచ్చినట్లు వాళ్ళని వారాల తరబడి మంచం దిగనివ్వకుండా పైగా కాళ్ళు కూడా పడుతుండేది రామభద్రమ్మ వాళ్ళకు. ఏ తెగులూ రోగం లేకపోయినా 'పత్యం' కూరలు వండించి పెట్టేది. 'ఏవంకా లేనమ్మ డొంక పట్టుకున్నది' అన్నట్లు రెండో కోడలికి జ్వరం, విరేచనాలు, వాంతులు రావాలని చేతి వ్రేళ్ళు విరుచుకునేది.

"అత్తయ్యగారూ, మీ పెద్దకోడలుగా నాదొక సలహా. తప్పుగా భావించకండి. ఈ మహేశ్వరి ఎప్పుడో ఒకప్పుడు ఉరి పోసుకు చావటం ఖాయమని నాకనిపిస్తోంది. ఆనక కేసు మీ మీదకు, నా మీదకు రాకుండా ఆవిడే మన మీద పడి తిడుతున్నట్టు, కొడుతున్నట్టు మనం ఏడుస్తున్నట్టు ముందే దొంగ కేసెట్ తయారుచేసి ఉంచుకోవటం మంచిది. ఇలాంటి హత్యలు పేపర్‌లో ప్రతిరోజూ చదువుతున్నాంగా. మీరు 'ఊ' అనండి. మిగతా విషయాలు నేను చూసుకుంటాను" అంటూ పెద్ద కోడలు ఇచ్చే చాలా చాలా సలహాలను తు.చ. తప్పకుండా పాటించేది రామభద్రమ్మ.

ఇలా ఎన్నో బాధలు అనుభవిస్తున్న మహేశ్వరి తన బాధ ఎప్పుడైనా భర్తకు చెప్తే 'తల్లే దైవం' అన్న గొప్ప నీతిలో మునిగిపోయివున్న రామచంద్రరావు అటూ ఇటూ ఏమీ చెప్పలేకపోయేవాడు. అలా భర్త వైపు నుండి కూడా మహేశ్వరికి ఏ విధమైన ధైర్యం రాకుండా పోవటంతో ఆమె జీవితం 'నరకం' అన్న భావనతో గడిపెయ్యటం, ఏడుపే 'తిండీ నిద్ర'గా భావించటం నేర్చేసుకుంది. పది సంవత్సరాల రొంపి జీవితం అనుభవించిన ఆమె ఇప్పటికీ అత్తగారి ముఖం చూడ్డానికి భయపడుతూనే ఉంది.

"నన్ను నోరారా అత్తయ్యగారూ అని ఎప్పుడైనా పిలిచావటే... ఏడుపుగొట్టు ముఖం దానా" అంటూ నిలదీసింది ఒకసారి రామభద్రమ్మ.

"నేను మిమ్మల్ని 'అత్తయ్యగారూ' అని పిలవాలని ఏ రోజుకారోజే ప్రయత్నిస్తున్నాను. పాత విషయాలు మర్చిపోయి మీ దగ్గరకు చేరాలని తంటాలు పడుతున్నాను. ఈ లోగానే మీరు నన్ను తిట్టిపోస్తున్నారు. ఆ బాధతో నా నోట్లోంచి మాటలు రావటం లేదు" అని నోరెత్తి చెప్పాలనుకుంది మహేశ్వరి. కాని చెప్పలేక గుండె పొరల్లోనే ఆ మాటలు దాచేసుకుని గదిలోకి వెళ్ళి కుళ్ళికుళ్ళి ఏడ్చేది. ఎవ్వరూ వచ్చి భోజనం చేయమనేవారు కాదు. మహేశ్వరి చేసేది కాదు.

"పెళ్ళయిన ఎనిమిది సంవత్సరాల తర్వాత" భార్య బాధలు చూడలేక ఆమెకు మోక్షం కలిగించాలి అనే నిర్ణయానికొచ్చాడు రామచంద్రరావు. "మేం విడిగా ఉంటాం" అని అన్నదమ్ముల ముందు అనేశాడు. ఆ అవకాశం ఎవరి ద్వారా ఎప్పుడొస్తుందా అని ఎదురుచూసే మిగతావాళ్ళు ఏం.చేయం మాకందరికీ కలిసి ఉండాలనే ఉంది. నువ్వీ నిర్ణయం తీసుకున్నాక కుదుర్తుందా? నువ్వన్నట్టే చేద్దాం. ఎవరి పోర్షన్‌లలో వాళ్ళు వండుకు తిందాం. మరి 'అమ్మ' విషయం...?" పెద్ద కొడుకు ప్రశ్నించాడు.

"అమ్మకూ వాటా ఉంటుంది. ఆవిడకు ఎవరిష్టమైతే వాళ్ళ దగ్గరే ఉండటం... చివరకంటా వాళ్ళే చూడటం... ఆఖరున ఆమె ఆస్తి వాళ్ళకు మాత్రమే చెందేలా నిర్ణయించుకోవటం" రెండో కొడుకు రామచంద్రరావు వివరించాడు.

"కని పెంచినందుకు ఆవిడను చూడవలసిన బాధ్యత అందరి మీదా ఉంటుంది. ఆస్తి కావాలి కాని, అమ్మ అక్కరలెద్దు..." లోపల్నుండి వస్తూ అంది పెద్ద కోడలు మండుతున్న పొయ్యిలో మరో ఎండుకట్టెను పెడుతున్నట్టుగా..."

అంతే...


ఇల్లు నాలుగు పోర్షన్‌లు అయ్యింది. అదిగో... అప్పటి నుంచే రామచంద్రరావు మీద కూడా బాగా 'కసి' పెంచేసుకుంది రామభద్రమ్మ. అప్పటి నుండి ఎన్నో శాపనాకారాలు, ఎన్నెన్నో పెడార్థపు మాటలు, మరెన్నో ఈసడింపులు, ఇంకెన్నో బండబూతులతో మహేశ్వరినే కాకుండా రామచంద్రరావుని కూడా మానసికంగా హింసించటం పనిగా పెట్టుకుంది రామభద్రమ్మ.

"పెళ్ళాం మాటలు వినే పనికిరాని వెధవవు తావని ముందే తెలుసుంటే పుట్టిన వెంటనే పెంట తొట్టెలో పడేసి ఉండేదాన్ని" అంటూ కన్నతల్లులు అనరాని మాటలు అంటున్నా, రామచంద్రరావు ఇంటి తలుపులు దబాదబా బాది అసహ్యంగా ఆమె ప్రవర్తించినా... పెద్ద కొడుకు ఇంట్లో పెంట తెచ్చి తన గుమ్మం ముందు పోసినా "అమ్మ రుణం" అన్న పదాల అర్థం పూర్తిగా తెలుసున్న వాడు కనుక పెదాలు విప్పలేక పోయేవాడు రామచంద్రరావు.

"నా కడుపున పుట్టి నా మీదే విరోధమా, ఒరేయ్... నేను శాపం పెడుతున్నాను... నీ బిడ్డలు నీక్కాకుండా పోతారు..."

"నా పాలు తాగావే. గుండెలమీద పడి, ఇప్పుడు నా పాలన్నీ కక్కరా వెధవా..." అంటూ మనుషులు మాట్లాడని సినిమా పద్ధతి డైలాగ్స్ మాట్లాడినా రామచంద్రరావు నోరు మెదపలేకపోయేవాడు.

అతనికి తెలుసు. ప్రపంచంలో ఉన్న ఏ తల్లీ కొడుకుని 'దూరం' చేసుకొనేలా మాట్లాడదు. కాని, తాత్కాలిక ప్రయోజనం, స్వార్థ ప్రయోజనం కోసం కొన్ని దుష్టశక్తుల మాయలో, వలలో పడి



ఎవరైనా అలా తిడతారు. అలా ప్రవర్తిస్తారు. ఇందులో వింతా, విచిత్రం లేదు. అని అతనికి తెలుసు. అందుకే మౌనం వహించేవాడు.

ఇరుగు పొరుగువాళ్ళు వచ్చి 'ఈ విధంతా సంతగోల చేసేస్తుందా ముసలావిడ. పోయే వయసులో ఇదేం పాడుబుద్ధి. ప్రేమగా ఉండొచ్చుగా. ఒక్కడే కొడుకైతే ఇలా ప్రవర్తించేదా... ముగ్గురున్నారు కనుక... నువ్వు చచ్చినా ఫర్వాలేదని, నీ మంచితనాన్ని లోకువగా తీసుకుని ఆడిస్తుంది. చూడబ్బాయ్... 'తల్లి'కి కూడా 'హద్దు' ఉంటుందయ్యా. నువ్వు భరించినా మేం భరించలేకపోతున్నాం. ఆ తిట్లు వింటే మాకే ఉరిపోసుకు చావాలనుంది. రాబోయే ప్రపంచయుద్ధం ఇప్పుడే టీ.వి.లో చూస్తున్నట్టుంది మాకు. నువ్వు ఆవిడ మీద పోలీసు కేసు పెడితే మేం అందరం సపోర్టు ఉంటాం. అప్పుడుగానీ ఆవిడ నోరు ముయ్యదు. ఇలాంటివాళ్ళు వెయ్యిల్లో ఒక్కరుంటారులే" అంటూ వాళ్ళంతా ఇంటి దగ్గరకొచ్చి రెచ్చగొట్టినా పైకి లేచేవాడు కాదు రామచంద్రరావు.

## కార్తీక్ సతుల గోల



ఇన్‌కంటాక్స్ ఇబ్బందులతోనే సత మతమై పోతున్న నటుడు కార్తీక్‌కి మరో ఇబ్బందీ వచ్చి పడింది. కార్తీక్ భార్య అలిగి ఊటీ వెళ్ళిపోయిందని, దాంతో ఆయన మరెవరో యువతిని తెచ్చి పెట్టుకున్నాడని పుకార్లు వినిపించాయి. కాని పుకార్లు లేపిన వారి గుండెల్లో బాంబులు పడేలా కార్తీక్ ఓ నిజం చెప్పాడు. "నిజానికి నాకు ఇద్దరు భార్యలు. నా మొదటి భార్య రాగిణికి ఇద్దరు పిల్లలు కూడా. నా రెండో భార్య రతికి ఒక్కరు సంతానం. మేమంతా కలిసే ఒకే ఇంట్లో ఉంటున్నాము. రతి ఎవరో కాదు, రాగిణి పెద్ద చెల్లెలే. రాగిణి నా పెద్ద కొడుకును ఊటీ స్కూల్లో చేర్పటానికి వెళితే నేనంటే గిట్టని వాళ్ళు నేను, నా భార్య విడిపోయామని పుకార్లు రేపుతున్నారు. ఇప్పుడేమంటారో చెప్పండి?". ఇక ఎవరు మాత్రం ఏమంటారు.


విడిపోయిన చాన్నాళ్ళకు రామచంద్రరావు మేనమామ అచ్చారావు వచ్చి "ఏమయ్యా. మీ అమ్మ నాకు 'అక్కే' కావచ్చు. కానీ మరీ తప్పుడు తనంగా ప్రవర్తిస్తోంది. వెనకాల ఉన్నవాళ్ళు రెచ్చగొడితే మాత్రం ఈవిడకుండొద్దూ ఇంగితజ్ఞానం. చచ్చాక మీదపడి ఏడ్చేవాళ్ళని ఒక్కళ్ళనైనా మిగుల్చుకోలేకపోతోంది. ఈవిడ గురించి నీకన్నా నాకే బాగా తెలుసు. చిన్నప్పట్నుంచీ. పుట్టింటికొచ్చిన ప్రతిసారీ వాళ్ళమ్మతో తగువులాడి మమ్మల్నందర్నీ శాపనాకారాలు పెట్టి మరీ వచ్చేది. ఈవిడ తత్వం భయంకరం అబ్బాయ్. నీ పట్ల ఒక కంట్లో బెల్లం... మరో కంట్లో కారంలా ప్రవర్తిస్తుంది చూడు... ఇది ఎవరూ భరించలేరు.

'పెద్దవాళ్ళు' ఉన్నారంటే సమస్యలను తగ్గించి ఇంటిని స్వర్గంగా చెయ్యాలయ్యా. వాళ్ళు పోయాక వాళ్ళ గురించి వెనకనున్నవాళ్ళు రోజా తలచుకునేలా మెలగాలి. ఇలా ప్రవర్తించి ఈవిడగారు సాధించేదేమిటి? ఈ చివరి వయసులో. నాకు స్వయానా అక్కగారైన ఆవిడను విమర్శించటం నేను చేస్తున్న తప్పు పనే కావచ్చు. కాని ఏ సమస్యకైనా ఒక ఫుల్‌స్టాప్ ఉండి తీరాలి. అందుకే నేనిప్పుడొచ్చింది.

ఆవిడ మహేశ్వరిని తిడుతున్నప్పుడు నువ్వు కూడా వెళ్ళి నీ పెళ్ళాం జుట్టు పట్టుకుని మా అమ్మ మాట వింటావా లేదా అని నాలుగు తన్నితే మీ అమ్మ నిన్ను నెత్తి మీద ఎక్కించుకునేది. ఎంతోమంది కొడుకుల్లా నీ పెళ్ళాన్ని కిరసనాయిలు పోసి అంటించో, పురుగుల మందు అరటిపండులో పెట్టి ఇచ్చో, పీక నులిమి చంపి ఆత్మహత్యగా చిత్రించో... నువ్వు కనుక నీ పెళ్ళాన్ని చేసి ఉంటే... అప్పుడు మీ అమ్మ 'నా కొడుకే... నా కొడుకే...' అంటూ పొగుడుతూ ఉండేది కదూ! ఇలా చాలాచోట్ల జరుగుతున్నాయయ్యా. పేపర్లో చదవటంలేదా?

రామచంద్రరావూ "అమ్మ దైవం" కాదనను. ఆ గొప్ప రాజనీతి నీ నరనరంలో జీర్ణించుకుపోయింది. నువ్వు విడిపోయిన తర్వాత ఇప్పటివరకు ఏం సాధించావు. నీ తల్లి రోడ్డుమీద పడి బండగా తిట్టినా నోరు మెదపలేకపోతున్నావు. చూడబ్బాయ్... నేనూ ఓ 'రాజనీతి' చెప్తాను విను. ఇటు నిన్నే నమ్ముకొచ్చిన 'నీ పెళ్ళానికీ' న్యాయం జరగాలి. ప్రపంచం తీరు తెలుసుకుని బ్రతకవయ్యా. నీ అమ్మని చూడ్డానికి ఇంకా ఇద్దరున్నారు. కాని నీ పెళ్ళాన్ని చూడ్డానికి ఆవిడకు వేరే మొగుళ్ళు లేరు. బండగా మాట్లాడుతున్నాను కదూ! నీకు అలా చెప్తేకాని అర్థం కాదయ్యా. ఇప్పుడు... తల్లిపాలు కలుషితం, తల్లి కలుషితం, తల్లి మనసు కలుషితం... నీ తల్లిని విమర్శిస్తున్నందుకు కోపంగా ఉందా? ప్రపంచంలో వున్న తల్లులందరూ దేవతలే అని చెప్పడానికి వీల్లేదయ్యా... నిజంగా అలాంటి తల్లులకి నేను శతకోటి నమస్కారాలు పెడుతున్నాను.

నేనో ప్రశ్న అడుగుతాను. సూటిగా సమాధానం చెప్పు. తల్లులందరూ మంచివారైతే ఒక కొడుక్కి తల్లిగా చాలామంది తల్లులు తమ కోడల్ని ఇష్టం లేకపోతే చంపేస్తున్నారు. కేసు లేకుండా చేసుకుంటున్నారు. ఇది జగమెరిగిన సత్యం. మరి అలాంటి తల్లులందరూ ఆ కొడుకుల పట్ల నిజమైన తల్లులేనంటావా? దేవతలే అంటావా? బాగా ఆలోచించుకో అబ్బాయి.



## ఇక దేనికైనా రెడీ!

చిన్ని కళ్ళ చిన్నది లైలా ఎక్స్‌పోజింగ్‌లో పూర్తిగా విజృంభించకపోతే దక్షిణాది జనాలు మరచిపోతారనుకుందేమో 'ఇక దేనికైనా రెడీ' అంటూ ప్రకటించేసింది. దానికి తగ్గట్టుగానే ఓ మలయాళ సినిమాలో తన అందాలను దాపరికం లేకుండా ఆరబోసిందట. దాంతో మళ్ళీ అవకాశాలు కుప్పలు తెప్పలుగా వస్తాయని అమ్మగారి ఆశ. తీరుతుందంటారా?

నీ మేలు కోరి చెప్తున్నాను. సమస్య విషమించి నీ భార్య నీకు దూరం కాకముందే ఆవిడతో, పిల్లలతో నువ్వెక్కడికైనా వెళ్ళిపో. సుఖంగా ఉండు. ఆస్తి ఉంటే తర్వాత చూద్దాం.'' అంటూ హితబోధ చేసి వెళ్ళిపోయాడు.

అయినా రామచంద్రరావులో 'చలనం' రాలేదు. 'అమ్మ ఋణం...' అవే అతని గుండెలో నాటుకుపోయాయి. తల్లి ఋణం తీర్చుకోవటం గురించి ఎవరైనా అడిగితే 'కొన్ని కోట్ల తిట్లు తిట్టినా పదేళ్ళుగా నన్నూ నా భార్యనూ పిల్లలనూ మానసికంగా కృంగదీసినా మా గురించి వ్యతిరేకంతో బంధువర్గంలోనూ, చుట్టుపక్కల అదేపనిగా చెప్పినా 'ఒక్క మాట' ఇప్పటివరకూ ఆమెను తిరిగి అనకపోవటమే నేను ఋణం తీర్చుకున్నట్టు లెక్క. అమెకు తిండీ బట్టలూ పెడితేనే గొప్పా...?' అనే వాడు వేదాంత ధోరణిగా.

అయినా పెద్ద కోడలు ఆడిన నాటకంలో 'విధి' రామచంద్రరావునే ఓడిపోయేలా చేసింది. ఇంట్లో అందరూ రామచంద్రరావుని చెప్పులతో, కర్రలతో కొట్టేలా చేసి, రామచంద్రరావే తనపై కత్తితో దూసుకొచ్చి గాయపరిచినట్లు రక్తాలతో రామభద్రమ్మ పోలీసు స్టేషన్‌కెళ్ళి పోలీసు కేసు పెట్టేట్లు చేసి, అతన్ని అరెస్టు చేయించి, క్రిమినల్ కేసు పెట్టించి, అతను కోర్టు చుట్టూ తిరిగేలా చేసింది తెర వెనక నుండి ఆ పెద్దకోడలు. అది తెలుసుకోలేకపోయిన తల్లిమీద రామచంద్రరావుకి జాలివేసింది. కోపం కొంచెం కూడా రాలేదు.

"ఇదంతా విధి ఆడించే నాటకం. ఏది ఏమైనా ఆమె కడుపులో నుంచి వచ్చాను. సహించాలి. నవ్వులపాలు చేసినవాళ్ళే తల దించుకునే రోజు వస్తుంది'' అనేవాడు. ఇదంతా గతం. పదేళ్ళుగా జరుగుతున్న విషయం.

### ప్రస్తుతం ...

రామభద్రమ్మ హై బి.పి.తో మంచంపట్టి రోజురోజుకూ క్షీణిస్తూ పూర్తి అస్వస్థలోకి మారిపోయింది. ఫ్యామిలీ డాక్టర్ ఆదిరత్నం రోజూ వచ్చి చూస్తున్నాడు. ఆమెకు వ్యాధి ఎక్కువవుతూనే ఉంది. తగ్గుముఖం పట్టే సూచనలు కనిపించడంలేదు. ఆమె ఆ మూల గదిలో ఒక మూలగా కుక్కిమంచం మీద పడుకుని ఉంది. చుట్టూ ఉమ్ములు, గుడ్డలు, బూజులు, కాగితం ముక్కలు చెత్తా చెదారంతో గదంతా దుర్గంధపూరితంగా ఉంది. పెద్ద కొడుకు, ఆఖరి కొడుకు దూరంగా వున్న ఆమె గది దగ్గరకు అప్పుడప్పుడు వచ్చి మరీ దూరంగా నిలబడి సెంటు జల్లి, అగరవత్తులు వెలిగించి వెళ్తున్నారు. మిగిలినవాళ్ళు ఆ ప్రాంతానికి వచ్చి చాలా రోజులైంది.

రానురాను ఆమె కాలకృత్యాలు మంచంమీదే అన్న పరిస్థితికి వచ్చేసింది. పెద్ద కోడలు, ఆఖరి కోడలు గంట ఒక గండంగా గడుపుతున్నారు. ఆమె బట్టలు మార్చటానికి, శుభ్రం చేయటానికి పనిమనిషిని పెట్టారు. రెండు మూడు రోజుల్నుంచి రోజుకి వంద రూపాయలు ఇచ్చినా ఈ కంపు భరించలేనని ఆవిడా మొండికేసింది.

"ఏమర్రా... చివరి రోజుల్లోకి వచ్చేశాను. నన్ను మీరెవరూ చూడడంలేదు. మిమ్మల్ని నేను నెత్తిన పెట్టుకున్నాను కదర్రా. నా కంపును భరించలేకపోతున్నారు. మీ కంపులు నేను పన్నీరు, అత్తరు, సెంటులా ఆరగించాను కదా. మూడు రోజుల్నుండి బిళ్ళ అందించి మంచినీళ్ళు ఇచ్చేవారే లేరు. చూపు కూఢా కనిపించటం లేదు. నా ఆస్తి కోసమే ఎర వేసి కూర్చున్నారు. ఇది మీకందరికీ ధర్మమా!?...'' గొణుక్కుంటోంది అదే పనిగా రామభద్రమ్మ.

ప్రపంచంలో క్రిములన్నీ ఆ గదిలోనే ఉన్నట్టుంది ఆ వాతావరణం. ఆమె శరీరం మీదా పురుగులు పాకుతున్నాయి. వెదురుకర్రలు, తాటాకు చాప, కొబ్బరితాళ్ళూ...రెడీగా దొడ్లో ఆ మూలన ఉంచరా అని, పెద్దకొడుకు పాలేరుకు బెత్తాయించటమూ రామభద్రమ్మ పసిగట్టింది. ఆమెకు ఊపిరి పీల్చుకునే శక్తి కూడా తగ్గిపోయింది.

### ఆ మర్నాడు నుంచి

రామభద్రమ్మ హృదయాన్ని పంచామృతాలతో కడుగుతున్న భావన కలుగుతోంది ఆమెకు. ఆమె మనసు పొరకు శుద్ధమైన బంగారు రేకుతో తాపడం చేస్తున్న భ్రమ! రామభద్రమ్మను గంట గంటకు శుభ్రం చేస్తున్నారు. గంట గంటకు బట్టలు కూడా మారుస్తున్నారు. పెద్ద డాక్టరు సలహాపై హాస్పిటల్‌లో ఉంచారు. పురుగులు పట్టిన శరీరాన్ని వేడి నీళ్ళతో తుడిచి ఆయింట్‌మెంట్ పూశారు. పాత గాయాలకు డ్రస్సింగ్‌లు చేశారు. స్పెషలిస్టులు కూడా వచ్చి చూశారు. గుండె, ఊపిరితిత్తుల పరిస్థితి అదుపులోకి వచ్చింది. బి.పి., నార్మల్ అయ్యింది. కొంచెం కొంచెం ఆరోగ్యంలో మార్పు వచ్చి నెమ్మదిగా మాట్లాడగలుగుతోంది. ఇంకో రెండు రోజులకు ఎవరి ఆధారం లేకుండా కూర్చోగలిగింది. మనుషుల్ని ఆనవాలు పట్టే స్థితికి వచ్చింది కొంచెం కొంచెంగా.


ఆరోజే ఆమెను ఇంటికి తీసుకొచ్చారు. ఇప్పుడు ఆమె గదంతా సుగంధ భరితంగా మారిపోయింది. కుక్కిమంచం స్థానంలో పరుపు మంచం వచ్చింది. ఆమె అస్వస్థత నుండి కళ్ళు తెరిచి, పూర్తి స్పృహలోకి వచ్చేసింది. ఇదివరలా తన శరీరం మీద చిరిగి, కంపుకొట్టే బట్టలు లేవని గ్రహించింది. పురుగులు పట్టిన స్థితిలోకి వచ్చిన తన శరీరంలో మార్పు వచ్చినట్టు గమనించింది. ఉన్నట్టుంది ఏదో జరిగింది. ఏం జరిగింది? రామభద్రమ్మకు అర్థం కావటం లేదు. ఈ సారి కళ్ళు బాగా పెద్దవి చేసుకుని చుట్టూ పరిశీలించిందామె. ఆ గదంతా ఇంద్రభవనంలా అలంకరింపబడి ఉంది. ఇదివరలా ఎక్కడా పురుగులు లేవు. కాని తను పురుగుల్లా చూసిన రామచంద్రరావు, మహేశ్వరి పిల్లలు ఓ మూలగా నిలబడి ఉన్నారు బిక్కుబిక్కుమంటూ.

"మీరెందుకొచ్చారు. నా శవాన్ని కూడా తాకవద్దని శాసించాను కదరా పాపాత్ముడా. నేను

(61వ పేజీ చూడండి)

## వస్త్ర వ్యాపారంలో మలైకా అరోరా!

'ఛయ్యా ఛయ్యా...' సుందరి మలైకా అరోరా వస్త్ర వ్యాపారం మొదలెట్టిందట. ఎం టీవీలో యాంకర్‌గా పని చేసి ఆ తర్వాత సినిమాల్లోకి అడుగు పెట్టిన ఈ భామ తనకు తానుగా బట్టలు వేసుకోవటానికి పొదుపు చూపినా ఇతరులకు మాత్రం రకరకాల వస్త్రాలు అందించడానికి రెడీ అంటోంది. మరి అందాలు ఆరబోయడానికి సై సై అంటూ తెరపైకి దూసుకొస్తున్న అక్క అమృతా అరోరాకి మంచి (నిండుగా కనిపించే) బట్టలుంటే ఇవ్వచ్చుకదా! అని ఆమె అంటే గిట్టని వాళ్ళు చెవులు కొరుక్కుంటున్నారు.



# 'రమ్మీ' ఆట నేరం కాదు



జూబ్లీ హిల్స్ పోలీసు ఒక క్లబ్‌పై దాడిచేసి, పేకాడుతున్న వారిని, మేనేజ్‌మెంట్‌పై, ఏ.పి. గేమింగ్ యాక్టు క్రింద కేసు నమోదు చేయగా, క్లబ్, ఎఫ్.ఐ.ఆర్. కొట్టేయవలసిందిగా ఏ.పి. హైకోర్టును ఆశ్రయించారు.

పంచనామాలోని, ఎఫ్.ఐ.ఆర్.లోని విషయాలు నిజమని నమ్మినప్పటికీ, 'రమ్మీ' ఆట నేరం కాదు. ఈ చట్టానికి భిన్నం కాదు. మరియు 1996లో సుప్రీమ్ కోర్టు తీర్పు, 1998లో ఏ.పి. హైకోర్టు ఇచ్చిన తీర్పుల ప్రకారం కేసు పెట్టే వీలు లేదు అని క్లబ్ వాదన.


కేసు విచారణలో ఉన్నది. క్లబ్ రూ. 1,45,000 పైగా ఆడుతున్న మెంబర్ల వద్ద నుంచి వసూలు చేసింది. ఇది 'కామన్ గేమింగ్ హౌస్' అనే పదాల నిర్వచనం క్రింద వచ్చే కేసు. అంతేకాదు, ఈ క్లబ్ కేసుకు 1968లో సుప్రీమ్ కోర్టు ఇచ్చిన తీర్పు 2002లో ఏ.పి. హైకోర్టు తీర్పు వర్తిస్తాయి. కనుక కేసు కొట్టేయకూడదు అని పి.పి. వాదన.

పి.పి.వాదన సరికాదు. 2002లో ఇచ్చిన తీర్పుపై రిట్ అప్పీలు వేయబడింది. అందులో 'రమ్మీ' ఆడవచ్చు, క్లబ్‌లో అని తీర్పు వచ్చింది అని క్లబ్ తిరిగి సమాధానం.

'మూడు ముక్కల' ఆటలా, కేవలం, 'ఛాన్స్' (అదృష్టం)పై ఆడే ఆట కాదు రమ్మీ. 'రమ్మీ' ఆటలో జ్ఞాపకశక్తి ఉండాలి. ముక్కలు పడేసే తీరుకి 'స్కిల్' (నేర్పు) ఉండాలి. కనుక రమ్మీ పూర్తిగా ఛాన్స్‌పై ఆధారపడిన ఆట కాదు. ఈ ఆటకు స్కిల్ కావాలి. బ్రిడ్జి ఆటలోని ఛాన్స్ మాదిరిదే రమ్మీలోని ఛాన్స్. రమ్మీలో స్కిల్ అనవసరం అనటం సరికాదు. 1968లో సుప్రీమ్ కోర్టు చెప్పిన పై విషయాలు ఏ.పి. హైకోర్టు ఉదహరించింది. సుప్రీమ్‌కోర్టు, ఇతర హైకోర్టులు ఇచ్చిన తీర్పులు విశదీకరించబడినవి ఈ తీర్పులో.

పై అంశాలను పరిశీలించిన ఏ.పి. హైకోర్టు ఏమన్నదో చదవండి.

ఈ చట్టంలోని సెక్షన్ 15 రమ్మీకి వర్తించవు. రమ్మి స్కిల్‌తో కూడిన ఆట. కనుక మేనేజ్‌మెంట్ లేక క్లబ్, లాభాలు గడిస్తున్నది అనే విషయం అప్రస్తుతం. కనుక రమ్మీ సిండికేట్ (13 ముక్కలతో ఆట) ఏ.పి. గేమింగ్ చట్టంలోని సెక్షన్ పరిధిలోకి రావు అని తేల్చి చెప్పింది.




కనుక ఎఫ్.ఐ.ఆర్. కొట్టివేయబడింది. స్వాధీనం చేసుకున్న ప్రాపర్టీ, పిటీషనర్లకు ఇచ్చివేయవలయును అని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇది హైకోర్టు తీర్పు

***(2003 క్రిమినల్ లా జర్నల్ 143)***

**(సూచన : రమ్మీ/సిండికేట్ ఆటగాళ్ళు ఈ తీర్పు జేబులో పెట్టుకుని ఆడితే ఎట్లా ఉంటుంది. కాని రమ్మీ ఆడుతున్నారు అని కేసు పెడితే కదా! మూడు ముక్కల ఆట ఆడుతున్నారు అంటే! ఈ తీర్పు చెల్లదు).**

## పెద్దవాళ్ళు

***(53వ పేజీ తరువాయి)***

చచ్చానో బ్రతికానో చూద్దామనా, నన్ను ఎగతాళి చేద్దామనా. నా అన్నవాళ్ళు నాకున్నారు. మీరు నా వాళ్ళు కాదు. పోండి..." ఆవేశంగా అరిచింది రామభద్రమ్మ ఆ నీరసంతోనే. పొరుగింటావిడ రామభద్రమ్మకు విషయం అంతా చెప్పింది నెమ్మదిగా అర్థమయ్యేలా. రామభద్రమ్మ కళ్ళలో నీళ్ళు సుళ్ళు తిరిగాయి. అవి ఆగలేక అదుపు తప్పి చెంపలమీదుగా జారిపడి బట్టలు తడిసేలా ప్రవహించాయి. పశ్చాత్తాపం పెల్లుబికి గోదారి కెరటంలా ఎగిసిపడింది.

"ఏమిటే... నన్ను వాళ్ళందరూ పది రోజుల్నుండి వదిలేశారా. మీరిద్దరూ నాకు సేవలు చేశారా? నాకు కొత్త ప్రాణం పోశారా? ఆ నరకపు గదిలోకి, ఈ దుర్మార్గపు మనసు దాని దగ్గరకు రావాలని మీకెలా అనిపించిందర్రా. ఇన్నేళ్ళూ వాళ్ళంతా నా ఆస్తి కోసం గోతి దగ్గర నక్కల్లా కాచుకుని కూర్చున్నారని గ్రహించాను. చెడ్డగా కనబడే వాళ్ళలో మంచివాళ్ళు, మంచిగా కనబడే వాళ్ళలో చెడ్డవాళ్ళు ఉంటారని గ్రహించలేక పోయాను. మిమ్మల్ని సమదృష్టితో చూడలేక పోయాను. నేను తప్పు చేశానర్రా తప్పు చేశాను.

చివరి ఈ పదిరోజులూ నన్ను 'ఛీ... ఛీ...' కొట్టి వదిలేస్తారని వాళ్ళని ఊహించలేకపోయాను. ఏ పెద్దతనంలో మనిషైనా కోరుకునేది... ఆశించేది... ఈ పది రోజుల 'సంబడం' విజయం అవ్వాలనే. నాకు ఇప్పుడు స్వర్గం చూపించిన మీరిద్దరూ దేవుళ్ళు కాదురా... ఇంకా గొప్పవాళ్ళు! చెయ్యెత్తి దణ్ణం పెట్టకూడదు కాని, క్షమించమని అడగగలనురా. వయసులో పెద్ద అయినా నేను 'పెద్దవాళ్ళు' లెక్కల్లోకి వెళ్ళలేకపోయానర్రా. మంచి మనసుల్తో మీరే నాకన్నా 'పెద్దవాళ్ళు' అనిపించుకున్నారు.

మీరు నా కంపును పులుముకుని దాన్ని ఆనందంగా స్వీకరించి నన్ను బ్రతికించి ఇప్పుడు నాకు నిజంగా తీరని ద్రోహం చేశారు. అవును. చచ్చిపోతే ఏ గొడవా లేకుండా పోను. బ్రతికి ఇప్పుడు నా ముఖం మీకిద్దరికీ చూపించలేక పోతున్నానర్రా. అలాగని నన్నొదిలేసిన వాళ్ళదగ్గరా ఉండలేను. వాళ్ళ ముఖాలు అసలు చూడలేను. నన్ను ఏ ఆశ్రమంలోనైనా దిగవిడిచి రారా రామచంద్రం... అమ్మా రెండో కోడలా... మహేశ్వరీ, నువ్వు నా కూతురులాంటి దానివి. నన్ను... నన్ను... పెద్ద మనసుతో క్షమించరా తల్లీ... నా తరపున నువ్వయినా ఆ రామచంద్రంగాడికి చెప్పమ్మా. మీరింకేమీ మాట్లాడడానికి, నన్ను ఇక్కడే ఉంచటానికి ప్రయత్నం చేయకండి. ఈ విషయంలో ఆ దేవుడు వచ్చి చెప్పినా వినను." రామభద్రమ్మ కళ్ళల్లోంచి నీటి ధారలు ఇంకా ఆగలేదు.

రామచంద్రరావు ఆమె నిర్ణయంలో మార్పు ఉండదని గ్రహించి మిగిలిన అందరితో సంప్రదించి ఆమెను ఆశ్రమంలో విడిచి రావడానికి ఏర్పాట్లు చేసి టాక్సీ పిలిపించి అందులో ఆమెను కూర్చోబెట్టాడు తన భార్యా పిల్లల సహాయంతో. మిగిలిన పెద్దలు, పిల్లలు ఎవరి పోర్షన్‌లలో వాళ్ళుండి, కిటికీల్లోంచి చూస్తున్నారు. వింత జంతువు ప్రయాణాన్ని తిలకిస్తున్నట్టు.

టాక్సీ నెమ్మదిగా కదులబోయింది.

రామభద్రమ్మ ప్రాణాలు గాలిలో వేగంగా కలిసిపోయాయి.

"అమ్మా..." "అత్తయ్యగారూ..."

రెండో కొడుకు, కోడలూ కేకలు పెట్టినట్లు ఏడ్చారు. పిల్లలు నానమ్మ మీద పడ్డారు. మిగిలిన అందరూ కిటికీలు వదలి, తలుపులు గడియ తీసుకుని బైటకొచ్చారు.

ఆ ముసలావిడ చుట్టూ నిలబడ్డారు.

చివరి కార్యక్రమాలు నిర్వర్తించడంకోసం!

✱